



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 28, మే, 2025



## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

వివరాలు 2 లో..

### సీఎం రేవంత్ రెడ్డి

ఖమ్మం, మే -27 : ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులతో హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
- ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- నకిలీ విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
- వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం



## రెండు ప్రాణాలను కాపాడిన డాక్టర్ స్పందన

- చికెన్ ఫాక్స్ వచ్చిన గర్భిణీకి సాధారణ ప్రసవం
- తల్లి బిడ్డ క్షేమం

భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలోని జీవన్ వైద్యశాల డాక్టర్ చల్లగుల్ల స్పందన అరుదైన వైద్యం చేసి తల్లి బిడ్డలను ప్రాణాపాయం నుంచి కాపాడి అరుదైన రికార్డ్ ను డాక్టర్ స్పందన సృష్టించారు. వివరాలకు వెళ్తే విలీన మండలామైన వేలేరుపాడు తాట్కూరు గోమ్ము గ్రామానికి చెందిన తమ్మల్ల కృష్ణవేణి 8 నెలల గర్భిణీ. ఆమెకు చికెన్ ఫాక్స్ రావడంతో గతంలో భద్రాచలం పట్టణంలోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో మొదటి కాన్పు సమయంలో ఆ మహిళ డాక్టర్ వద్ద ట్రీట్మెంట్ తీసుకుంది. రెండవసారి కూడా ఆ మహిళ డాక్టర్ వద్ద ఎనిమిది నెలలుగా ట్రీట్మెంట్ తీసుకుంటుండగా,కృష్ణవేణికి చికెన్ ఫాక్స్ సోకి, పురిటి నొప్పులు రావడంతో గత నాలుగు రోజుల క్రితం ట్రీట్మెంట్‌కి వెళితే చికిత్స చేసేందుకు సదరు డాక్టర్ నిరాకరించారు. కృష్ణవేణిని చూడకుండానే వేరే వైద్యశాలకు వెళ్లాలని చెప్పడంతో, కృష్ణవేణి బంధువులు ప్రముఖ గైకాలజిస్ట్ చల్ల గుండ్ల స్పందనను సంప్రదించారు. కృష్ణవేణిని పరీక్షించిన డాక్టర్ స్పందన కృష్ణ వేణి తల్లిదండ్రులకు మొదటి కాన్పు పెద్ద ఆపరేషన్ కాబట్టి, 8 నెలల గర్భిణీకి చికెన్ ఫాక్స్ సోకడం వలన ఆపరేషన్ చేయటం ప్రమాదమని సూచించారు. 2లో




## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)- వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి కలెక్టర్ కు వివరించారు.

2లో

## అమ్మాయిల పరిరక్షణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




- బాలికలు సమయపూర్తితో సమాజంలో ధైర్యంగా ముందుకు సాగాలి
- సోషల్ మీడియా పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలి
- రిక్కాబజార్ హై స్కూల్ లో నిర్వహిస్తున్న బాలికల రక్షణ, హ్యూమన్ ట్రాఫికింగ్ పై స్కూల్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

3లో

సూర్య
www.suryaa.com
బుధవారం 28, మే, 2025

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి : సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు.రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లై శ్రీలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, పిడి హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఎస్డీసి రాజేశ్వరి, డిసిఓ గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు ప్రాణాలను కాపాడిన డాక్టర్ స్పందన

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ చేస్తే తల్లి బిడ్డలకు ప్రమాదం అని వివరించడంతో,బంధువుల హామీ మేరకు డాక్టర్ స్పందన తన అనుభవానికి పెద్ద పరీక్ష అని భావించి,ఎలాగైనా తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలని, తీవ్రంగా కృషి చేసి కృష్ణవేణికి సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు. మొదటి కాన్పు పెద్ద పెద్ద ఆపరేషన్ అయి ఉండి. రెండవసారి చికెన్ ఫాక్స్ సోకిన గర్భిణీ మహిళకు చికిత్స చేయటమంటే పెద్ద సహెూపేత నిర్ణయం. ఏమైనా పొరపాటు జరిగితే తల్లి బిడ్డల ప్రాణాలకి ముప్పు వాటిల్లుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాంటి క్లిష్ట సమయంలో డాక్టర్స్ స్పందన సాధారణ ప్రసవం చేసి రెండు నిండు ప్రాణాలను కాపాడటం పట్ల కుటుంబ సభ్యులు బంధువులు డాక్టర్ స్పందనకు కృతజ్ఞతలు తెలియజేశారు.గతంలో డాక్టర్ స్పందన సాధారణ ప్రసవాలు అధిక సంఖ్యలో చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రికార్డ్ సృష్టించారు.

# నాగేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)** - మండల పరిధిలోని కొమరం ముత్యాలు గూడెంలో అనా రోగ్యంతో మరణించిన సున్నం నాగేష్ పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే జారె ఆది నారాయణ సందర్శించి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి




అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, పైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అపరిశుభ్రత దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రైన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని ప్రజలకు అవగాహన కల్పించాలని,ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. అన్ని ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కిట్లు, మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, నిర్వహించిన పరీక్షల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలని, అస్వస్థకు గురి అయిన విద్యార్థులకు తగిన వైద్యం అందించాలన్నారు. వసతి గృహాలలో కిచెన్ షెడ్ లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు.ఎక్కడైతే నీరు నిల్వలు ఉంటాయో అక్కడ ఇంకుడు గుంతలు నిర్మాణాలు, అజోళ్ల పెంపకం చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీ ట్రైబల్ వెలఫైర్ మణెమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్,డీసీ హెచ్ ఓ రవిబాబు,జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి,జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీదరా ఈఈ లు తిరుమలేష్, నళిని, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిల పరిరక్షణ అందరి బాధ్యత జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మే -27: బాలికల భద్రత పట్ల ప్రభుత్వ ప్రాధాన్యత లో మొదటి అంశంగా ప్రత్యేక రక్షణ వ్యవస్థ కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక రిక్కాబజార్ హైస్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ లకు నిర్వహించిన బాలికల రక్షణ, హ్యూమన్ ట్రాఫికింగ్ పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బాలికల భద్రత, హక్కులు, మానవ అక్రమ రవాణా నివారణ అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మాయిలకు కలిగే ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులను గుర్తించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అమ్మాయిలు అనుమానాస్పద వ్యక్తులతో మాటలాడే ముందు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ మహిళలు పంచుకోవద్దని సూచించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినట్లయితే, తక్షణమే అప్రమత్తం ఉండేలాగా అమ్మాయిలకు ధైర్యం కల్పించాలని వివరించారు. విద్యార్థుల మానసిక, శారీరక మార్పులను గమనిస్తూ అవసరమైన సందర్భాల్లో సలహా, సహాయం ఉపాధ్యాయులు అందించాలని తెలిపారు. సిబ్బందికి బాలికల పట్ల చైతన్యవంతమైన శిక్షణ, వర్క్‌షాప్‌లు నిర్వహించడం ముఖ్యమని అన్నారు. విద్యార్థులు భద్రంగా ఉండాలంటే ఉపాధ్యాయులు ముందుగా అప్రమత్తంగా ఉండాలని, మానవ అక్రమ రవాణా వంటి మానవతా విరుద్ధ చర్యలను ఎదుర్కొనేందుకు స్కూల్ అసిస్టెంట్ల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల మరమత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) - అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకువెళు తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మంగళవారం దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా ముందుగా లంకాలపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువపై నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణం పూర్తయితే స్థానిక రైతుల రాకపోకలకు వారి పంట రవాణాకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు.అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో పేరంటాల చెరువును పరిశీలించి అక్కడ జరుగుతున్న మరమ్మత్తుల గురించి అధికారులతో సమీక్షించారు. చెరువు మరమ్మత్తులు పూర్తయితే నీటి నిల్వ సామర్థ్యం పెరగనుందని అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకొని అలుగు కాలువలను పటిష్టంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. అలాగే కోమాల చెరువు అలుగు కాలువ మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ రైతుల సంక్షేమం కోసం వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పన వ్యవసాయానికి సంవృద్ధిగా సాగునీరు అందించడం, పంటపొలాలకు రహదారుల సౌకర్యం వంటి ఉపయోగకర పనులు నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయరంగాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రావు గంగాధర్ రావు, కేక్కిరాల రమేష్ , చిన్నశెట్టి యుగంధర్, వాసం శ్రీనివాసరావు, సొంగ ఏసుమని, సోయం ప్రసాద్,పగడాల రాంబాబు,చిన్నశెట్టి చిట్టిబాబు, పర్వతనేని ప్రసాద్ , కొయ్యల అచ్యుత్ రావు, సాయిల నర్సి, రొయ్యల కుమార్,ఇరిగేషన్ డిఈ ఎల్ కృష్ణ, ఏఈ కృష్ణ, కాంట్రాక్టర్ బుజ్జిబాబు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ఆయకట్టు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టాలి

**ఐటీడీఏ ద్వారా వాహనాలు, యంత్ర పరికరాల ఏర్పాటు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 ర్యాంపులు ఏర్పాటు చేయాలి**

**మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా**





భద్రాద్రి కొత్తగూడెంబ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)- జిల్లాలో పీసా యాక్ట్ ప్రకారం మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటు, నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ ఎండి భవిష్య మిశ్రా అన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో గిరిజన సమైక్యల ద్వారా ఇసుక ర్యాపుల ఏర్పాటు, నిర్వహణ కు తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పి.ఓ రాహుల్, ములుగు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రతో కలిసి టీజీ ఎండిసి, ఐటిడిఏ, మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జిల్లాలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపుల వివరాలు, ప్రస్తుతం ఇసుక రాంపుల నిర్వహణలో చేపడుతున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనింగ్ శాఖ ఎండికి వివరించారు. అనంతరం మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టడం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి జీవ నోపాధి పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గిరిజన మహిళా సంఘాల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఐటిడిఏ ద్వారా అవసరమైన వాహనాలు, యంత్ర పరికరాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గిరిజన మహిళా సమాఖ్యలకు మూడు రెట్ల అధిక ఆదాయం సమకూర్చుతుందన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులకు ఐటీడీఏ, మైనింగ్ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించాలన్నారు. ఏర్పాటు చేసే ప్రతి ఇసుక రాంపులలో మహిళా సమాఖ్యలకు తోడ్పాటున అందించే విధంగా ఐటిడిఏ నుండి ఒక అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8, ములుగు జిల్లాలో 3 ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వారాల్లో ఇసుక ర్యాంపులకు ఏర్పాటుకు ఉత్సాహవంతులైన మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక ఇసుక ర్యాంపును ప్రారంభించే విధంగా వారికి శిక్షణ అందించాలని సూచించారు. గిరిజన మహిళలు సమర్థవంతంగా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ వర్థంతి

**నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - భారతదేశ తొలి ప్రధానిగా, రాజనీతిజ్ఞుడుగా దేశ అభివృద్ధికి పునాది వేసిన దేశం మరువని దార్శనికుడు స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్వర్గీయ నెహ్రూ వర్థంతిని పురస్కరించుకొని మండలంలో విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి విముక్తి పొందిన భారతదేశ తొలి ప్రధానిగా ఆయన దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి సాధించేలా పాలన కొనసాగించారన్నారు. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి దేశం అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా కృషి చేశారన్నారు. నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూను చిన్నారులంతా ముద్దుగా చాచా నెహ్రూ అని సంబోధిస్తారని, ఆ మహనీయుడు స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు.ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు స్పష్టంగా వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, టెలికాం సభ్యులు బోదాసు కనకరాజు, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ కౌన్సిలర్స్ బాలశెట్టి సుందర్ రాజ్, తలుగు అనిల్, బాలపాసి, సుందర్‌లాల్ కోరి, పోస్ట్ ఆఫీస్ వాసు, మాధవరావ్, వెంకట్ యాదవ్, జానీభాయ్, జయప్రకాష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు గులాం మతిన్, కనకబోయిన రాము, శ్రీకాంత్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు”





దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని మల్లారం గ్రామంలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే నాగాంజలి రైతు సోదరులు ఖరీఫ్ లో చేపట్టవలసిన సాగు వివరాలు,భూసార పరీక్ష ప్రాముఖ్యత మొదలైనటువంటి విషయాల గురించి రైతులకు అవగాహన కలిగించారు.అదేవిధంగా పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, యూరియాని తక్కువగా వినియోగించడం, పంట మార్పిడి గురించి అవగాహన కలిగించారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి విత్తనాల ఎంపిక, విత్తనం కొనుగోలు చేసిన రసీదురుని భద్రపరచడం, పర్యావరణాన్ని రక్షించడం, నీటి యాజమాన్యం, ఇంకుడు గుంతల ప్రాముఖ్యత, ఫామ్ పాండ్ ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.వెటర్నరీ డాక్టర్ తేజ రాణి పశు వులలో వేయించవలసిన టీకాల గురించి రైతులకు తెలియజేశారు. దమ్మపేట వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, కళాశాల విద్యార్థులు,దాదాపు 100 మంది హాజరయ్యారు.

# ఏకలవ్య పాఠశాలలో సీట్ సాధించిన రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థి

**అభినందించిన అధ్యాపక బృందం**



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి ప్రవేశ ఫలితాలలో మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థి తేజావత్ స్వర్ణ తేజ నాయక్ సీటు సాధించాడు.ఈ సందర్భంగా రవీంద్ర పబ్లిక్ స్కూల్లో 5వ తరగతి చదివి ఆరో తరగతి ఏకలవ్య పాఠశాలలో సీటు సాధించిన తేజావత్ స్వర్ణ తేజ నాయక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్, అధ్యాపకుల సిబ్బంది అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు.

## తహసిల్దార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండల తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తాసిల్దార్ రాజారావుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ధరావత్ హర్ష, యువజన నాయకులు కోలా శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అడా హాక్ ప్రతిపాదిక నియామక పరీక్ష పేపర్ ఆవిష్కరణ





ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)– ఇల్లందు ఏరియా జి.యం.వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హై స్కూల్‌లో 2025, 26అకాడమిక్‌లో 13 మంది ఉపాధ్యాయులను అడాహాక్ ప్రతిపాదికన పరీక్ష పేపర్ ను పాఠశాల కరస్పాండెంట్ జి సుధాకర్ సీనియర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ నియామకమునకు 54 మంది అప్లికేషన్ అప్లికేషన్స్ పెట్టుకొనగా 47 మంది పరీక్ష కు హాజరు కాగా ఏడుగురు గైర్హాజరైనారనీ, ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ఈ నెల 29న డెమో క్లాసులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి శ్రీనివాస్ రావు, అకాడమిక్ ఇంచార్జ్ బి శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు బి.రవీందర్,ధనలక్ష్మి,టి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు సొసైటీ పాలకవర్గం లక్ష్యం - సొసైటీ చైర్మన్ కొత్వాల

### సొసైటీ ద్వారా జీలుగులు పంపిణీ ప్రారంభం



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – రైతుల శ్రేయస్సు ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తున్నదని సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం సొసైటీ కార్యాలయంలో రైతులకు సబ్సిడీపై జీలుగులు పంపిణీ ప్రక్రియను కొత్వాల ప్రారంభించారు. జీలుగులు 30 కిలోల బస్తా రూ 4275 లు ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ 2137.50 లకు రైతులకు పంపిణీ చేయనున్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మండలంలోని రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తున్నదన్నారు.రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎమ్మార్పీ ధరలకు ఎరువుల పంపిణీ, రుణాలు పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు.రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి శంభో శంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్, బర్ల వెంకటరమణ, వ్యవసాయ శాఖ ఏఈవోలు ఎం సుజాత,సిహెచ్ శాంతి,సొసైటీ సీఈవో జీ లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీ నిర్వహించాలి

**జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**1367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు – మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 వ తేదీ నుండి 13 వరకు ఉదయం 9.30 గం" నుండి మధ్యాహ్నం 12–30 గం॥ వరకు జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 05 పరీక్షా కేంద్రాల్లో 1367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించడం కోసం కోసం 05 గురు చీఫ్ సూపర్ ఇండెంట్లు, 05 గురు డిపార్ట్ మెంటల్ అధికారులు, 2 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 5 సిట్టింగ్ స్క్వాడ్స్, 50 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. విద్యార్థులకు అన్ని సెంటర్స్‌లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, మెడికల్ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు ముందురోజే తమ పరీక్షా కేంద్రాన్ని గుర్తించాలని, పరీక్ష జరిగే రోజు ఒకగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ అనుమతి లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి. యం. వెంకటేశ్వ చారి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ విద్యుత్, పోస్టల్, మున్సిపల్ పంచాయతీ శాఖ, అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హౌసింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, మంజూరైన ఇళ్లనిర్మాణ పనుల్లో గ్రౌం డింగ్, బేస్‌మెంట్, మార్కుఅవుట్,రీ వెరిఫికేషన్ తదితర అంశాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని, తక్కువ ఖర్చుతో ఇళ్లనిర్మాణ విధానాన్ని లబ్ధిదారుల కు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇళ్లనిర్మాణ పురోగతి వివ రాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌యాప్‌లో నమో దు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వం సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశలవారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సిపిఐ

**ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం**

**కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజల్లో మమేకమై సేవలందించాలి**

**స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి**

**పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**

**సీపీఐ దంతలబోర శాఖా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) – పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని,మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు.మంగళవారం దంతలబోర గ్రామంలో సీపీఐ శాఖమహాసభ ఎల్లంకి శివరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు.నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు.ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కా ర్య క ర్త లు భా విం చా ల న్నా రు. పాల్వంచ మండలంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్టతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, వైఎస్ గిరి తదితరులు పాల్గొన్నారు.అనంతరం సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా పోలబోయిన వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా అంచ శ్రీను, శాఖ సభ్యులుగా సత్యనారాయణ, నారాయణ, నాగరాజు, సతీష్, కళ్యాణ్ రామ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తెలంగాణ స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా మట్టపర్తి రమేష్ ఎన్నిక



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)– తెలంగాణ స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా మట్టపర్తి రమేష్ ఎన్నికయ్యారు. ఈనెల 26న స్టేట్ ఒలంపిక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో స్టేట్ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి సమక్షంలో తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా ఎన్ అశోక్ హైదరాబాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సెక్రెటరీగా ధనుంజయ్ గౌడ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్, ట్రెజరర్‌గా కే కృష్ణని ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీగా మట్టపర్తి రమేష్ ను ఎన్నుకోవడం జరిగినది. మట్టపర్తి రమేష్ ఎన్నికవడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు పుట్ట శంకరయ్య, క్రిస్టోఫర్ బాబు, క్రీడా సంఘాలు, పుర ప్రముఖులు అభినందనలు తెలియజేసారు.



## నెహ్రూ జీవితం నేడు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి- ఎమ్మెల్యే మట్టా

### – నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మట్టా....



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవ భారతానికి పునాదులు వేసిన దేశ తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు, భారత రత్న, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి కి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఘన నివాళులు అర్పించినరు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక అధికారిగా, కార్యనిర్వహకుడిగా, రచయితగా మరియు పండితుడిగా, నెహ్రూ గారి జీవితం నేడు ప్రతి ఒక్కరికి ఆదర్శం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, నాయుకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప రాజనీతిజ్ఞుడు జవహర్లాల్ నెహ్రూ

### – పండిట్ జవహర్ లాల్ నెహ్రు వర్ధంతికి నివాళ్లు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** స్వతంత్ర భారతదేశ ప్రధమ ప్రధాన మంత్రి భారతరత్న జవహర్లాల్ నెహ్రూ వర్ధంతిని పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వియ్యం బంజర రింగ్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1947 భారత దేశం స్వాతంత్రం పొందిన అనంతరం16 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా సేవలు చేశారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సైన్స్ అండ్ టెక్నాలజీని నెహ్రూ ప్రోత్సంహించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ గొప్ప రాజనీతిజ్ఞుడని రచయితని స్వతంత్ర భారతదేశ పురోగతికి దేశ మొదటి ప్రధానమంత్రిగా నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కిసరి శ్రీనివాస్ రెడ్డి, రాజబోయిన కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, ఈడ కమలాకర్, మేకతొట్టి కాంతయ్య, షేక్ బాషా, గోగినేని రమేష్, మల్లెల రాజా, చిలక బత్తుల చెన్నారావు, వంగ వెంకటేశ్వర్లు, బల్లి కాసులు, గోదా చెన్నారావు, పాల్గొన్నారు.

## యోగతో ఆరోగ్య సమస్యల నుండి రక్షణ

### –ఆయుష్ విభాగంలో యోగ అవగాహన సదస్సు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** అంతర్జాతీయ యోగ దినోత్సవ సంబరాలు పె నుబల్లి ఆయుష్ విభాగం హెూమియో పతి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వీఎం బంజర్ గ్రామంలో లంకసాగర్ పిహెచ్ సి ఏఏఎం ఆరోగ్య కేంద్రం, సిబ్బంది వీఎం బంజర్ గ్రామ పంచాయితీ సిబ్బంది సంయుక్తంగా యోగ శిక్షణ, అవగాహనా సదస్సు నిర్వహించారు. గ్రామస్తులకు యోగ ప్రాముఖ్యతను వివరించారు. నిత్య జీవితంలో యోగను అనుసరించి బిపి, షుగర్, అల్సర్, వత్తిడి, వివిధ రకాల రుగ్మతల సమస్యల నుండి రక్షణ పొందవచ్చని యోగ తో మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరిస్తూ యోగ మాస్టర్ రామకృష్ణ స్థానికులకు యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ నాయక్, ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరావు, కార్యదర్శి శిరీష, ఎంఎల్హెచ్పి అలైక్య, ఏఎన్ఎం భేగం, రాణి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళ డెయిరీ కార్యాచరణ వేగవంతం చేయాలి...

### – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్., –ఇందిరా మహిళా డెయిరీ, రాజీవ్ యువ వికాసం, మహిళా మార్ట్ ప్రారంభోత్సవాలపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్.





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించి కార్యాచరణ ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, రాజీవ్ యువ వికాసం, మహిళా మార్ట్ ప్రారంభోత్సవంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. యూనిట్ల కొరకు పశు గ్రాసం పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇదివరకే ఉన్న గేదెల పాల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నాణ్యమైన పశుగ్రాసం పెంపుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకై ప్రతి గ్రామంలో రైతులను గుర్తించి వారికి పశుగ్రాసం విత్తనాలు తదితర సహకారం అందజేయాలని, లబ్ధిదారులు, పశుగ్రాస రైతులను టై అప్ చేయాలని అన్నారు. ప్రతి నెల1000 గేదెలు కొనుగోలుకు కార్యాచరణ చేయాలని, జులై నుండి కొనుగోలు ప్రారంభం కావాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలుకు వారం వారిగా కార్యాచరణ చేసి, ఏ వారం ఏ ఏ లబ్ధిదారులకు అందజేస్తుంది ప్రణాళిక చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ పిదప, యూనిట్ల పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. యూనిట్లు ఉన్నవి లేనివి తనిఖీలు చేస్తూ, వాటికి కావాల్సిన చికిత్సలు, మందులు అందజేయాలని, పాల ఉత్పత్తి పెరిగేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. యూనిట్ల ఇన్సూరెన్స్ కొరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించాలన్నారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల వివరాలు కార్పొరేషన్, బ్యాంకుల వారిగా సిద్ధం చేయాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులు పరిశీలన పిదప ఆయా బ్యాంకులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు 7722 ప్రతిపాదనలు బ్యాంకులకు పంపగా, 5183 లకు సమ్మతి అందినట్లు తెలిపారు. జూన్ 2 న అన్ని వర్గాలకు సంబంధించి రాజీవ్ యువ వికాసం మంజూరులు అందజేతకు చర్యలు చేపట్టాలన్నారు.ఖమ్మం నగరంలో అన్ని హంగులతో మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి సిద్ధం అయినట్లు కలెక్టర్ అన్నారు. ఇంకనూ మిగులు ఏర్పాట్లు ఉంటే బుధవారం ఉదయం లోగా పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్ష లో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయ లక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. శ్రీనివాస రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య...

### -ప్రయివేటు పాఠశాలలతో ఆర్థిక భారం..

### -సింగరేణిలో యూటీఎఫ్ ప్రజా జాత



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 27)తెలంగాణ రాష్ట్రంలో (ప్రభుత్వ పాఠశాలల్లో) సర్కార్ బడులలో ప్రయివేటుకు పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని టీఎస్యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు,కార్యదర్శి డీఎస్. నాగేశ్వరరావు అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు లక్ష్యంగా యూటీఎఫ్ చేట్టిన ప్రజా చ్కెతన్య జాత మంగళవారం కారేపల్లికి చేరుకుంది. మండలంలోని ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాలల్లో తల్లిదండ్రులకు సర్కార్ బడులలో అందుతున్న విద్య, ఉచిత సౌకర్యాలను వివరిస్తూ ప్రజాజాత సాగింది. ఈసందర్బంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్ జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ సర్కార్ బడులలో క్వాలీఫైడ్ ఉపాధ్యాయులు, కంప్యూట్ విద్యాభోధన, మధ్యాహ్న భోదనం, అల్పాహారం, పాఠ్యపుస్తకావు, యూనిఫామ్ వంటి అనేక సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు. తల్లిదండ్రుల మద్దతుతో అద్భుత ఫలితాలు రాబట్టవచ్చున్నారు. కారేపల్లి మండలంలో ప్రభుత్వం పాఠశాలలు పదిలో నూరు శాతం ఫలితాలు సాధించి సత్తాచాటాయన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జిల్లా కార్యదర్శి పి.సురేష్, కామేపల్లి మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, సింగరేణి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మంగీలాల్, కృష్ణారావు, నాయకులు సంతులాల్, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి సొసైటీలో పంపిణీకి సిద్ధంగా ఉన్న పచ్చి రొట్ట (ఎరువులు) విత్తనాలు

### –మండల రైతులు పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియం చేసుకోవాలి..ఏవో అశోక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 27)మండలంలో వాన కాలం 2025 సంవత్సరానికి రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల పంపిణీకి జీలుగులు,జనుము సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..జిలుగులు 250 క్వింటాలు జనుము 50 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. జీలుగులు 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.4275 కాగా 50 శాతం సబ్సిడీపై రూ.2137.5 లకు లభిస్తుందని తెలిపారు.అలానే జనుము 40 కేజీల బస్తా పూర్తి ధర రూ. 5020 కాగా 50 శాతం సబ్సిడీపై రూ.2510 లకు లభిస్తుందని తెలియజేశారు.కావలసిన రైతులు తమ వెంట పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ జిరాక్స్ తీసుకొని మాదారం,గేటు కారేపల్లి,కమలాపురం రైతులు ఏఈవో చంద్రకళ,ఫోన్ నెంబరు.9281037126, ఉసిరికాయలపల్లి రైతులు ఏఈవో ప్రమీల ఫోన్ నెంబరు. 9281037130,కోమట్లగూడెం,విశ్వనాథపల్లి రైతులు ఏఈవో మహేష్,ఫోన్ నెంబరు.9281037127,సింగరేణి,పేరుపల్లి రైతులు ఏఈవో మున్ని,ఫోన్ నెంబరు.9281037129, మాణిక్యారం, రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం రైతులు ఏఈవో నరేష్, ఫోన్ నెంబరు.9281037128 సంప్రదించి కూపన్ తీసుకోవాలన్నారు.కారేపల్లి సొసైటీలో కూపన్ ఇచ్చి పచ్చిరొట్ట విత్తనాలకు పైకం చెల్లించి వాటిని తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రైతులను కోరారు.

## పచ్చిరొట్ట విత్తనాలు తక్కువ ధరకు అందించాలి...సీపీఎం

ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండలంపచ్చిరొట్ట విత్తనాలు తక్కువ ధరకు అందించాలని సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు భూక్య నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులందరూ తమ భూముల్లో జీలుగు (పచ్చిరొట్ట) విత్తనాలు నాటి భూమి సారవంతంగా తయారయ్యేందుకు జీలుగు విత్తనాలు భూమిలోనే దున్నుతారని తెలిపారు.రైతుల అవసరాలను ప్రభుత్వం క్యాష్ చేసుకోవడం మంచిది కాదన్నారు.రైతుకు అవసరమయ్యే ప్రతిదీ అధిక ధరలకు విక్రయించడం దారుణమన్నారు.జీలుగు విత్తనాలను తక్కువ ధరకు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం జిల్లాలో అర్హులైన వేల మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవ్వలేదని వ్యవసాయ శాఖ మంత్రి,రెవిన్యూ శాఖ మంత్రి ఇద్దరు ఖమ్మం జిల్లా వారే కావటం రైతులకు రుణమాఫీ కాకపోవడం దుర్మార్గమన్నారు.మంత్రులు స్పందించి రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని కోరారు.అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏఈఓ వంశీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు సైదులు,వినోద్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువ సైకిల్ యాత్రను జయప్రదం చేయండి....డివైఎఫ్ఐ

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో పయనించాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డివైయఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30న మధిర నియోజకవర్గ ంలోని జమలాపురం నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర జూన్ 4వ తేదీన ఖమ్మం రూరల్ మండలంలోకి ప్రవేశిస్తుందని ఈ యాత్రను జయప్రదం చేయాలని డివైయఫ్ఐ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి పొన్నం మురళీ అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మురళీ మాట్లాడుతూ...చెడు వ్యసనాలు వద్దు-పోరాటాలే ముద్దు అన్న నినాదంతో డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర ప్రారంభించిందని ఈ యాత్రకు మండలంలోని యువతీ, యువకులంతా మద్దుతుగా ఉండాలని కోరారు.ఈ యాత్ర జూన్ నాల్గవ తేదీన మండలంలోని సత్యనారాయణ పురం నుం చి ప్రారంభమై ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్,తెల్దారు పల్లి, మద్దులపల్లి, తల్లంపాడు, పొన్నెకల్లు, అరేంపుల,ముత్తగూడెం,ఎం.వి పాలెం ,కాచిరాజు గూడెం,అరేకొడు గ్రామాల్లో పర్యటించి ఐదవ తేదీ అరేకొడు నుంచి తిరుమలాయపాలెం మండలంలోకి వెళుందన్నారు.ఖమ్మం రూరల్ మండలంలోని యాత్ర నిర్వహించే గ్రామాల్లోని యువతీ,యువకులు యాత్రకు పూర్తి సంఘీభావం, మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్,మండల అధ్యక్షుడు జక్కంపూడి కృష్ణ,మండల నాయకులు వట్టికోట నరేష్,తోట నరేష్ రెడ్డి, అనీష్,అరవింద్,పాషా,సిరికొండ నగేష్,శ్రీను,పట్టాభి, మల్లారపు లక్ష్మణ్,సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ స్ కి దారి(దరి)ఏది..!

### అర్జీదారుల వెతలకు అంతేది....!



తెలంగాణ ప్రభుత్వం స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రజల నుంచి వసూలు చేస్తున్న పీజుల చెల్లింపు ప్రక్రియ అస్తవ్యస్తంగా అగమ్యగోచరంగా తయారయి ప్రజల భయాందోళనకు గందరగోళానికి కారణభూతమవుతొంది .ఉద్యోగులు, వ్యాపారులు, వివిధరంగాల ప్రజలు రూపాయి రూపాయి పొదుపు చేసుకొని గత ముప్పైనలభై ఏళ్ల క్రితం లీగల్ గా అన్ని సరిచూసుకొని కొనుక్కు న్నప్పటికి తాజాగా ఈ ఎల్ ఆర్ స్ పోర్టల్ రన్ చేస్తున్న సిబ్బంది వేలాది అప్లికేషన్లను ఎఫ్ ఎల్ టి/ప్రొహిబిషన్ పేరుతో పెండింగులో చూపించి లబ్ధిదారులు 25% శాతం రిబెటు కోల్పోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి సైతం గండి పడుతోంది.ప్రభుత్వ స్థలాలను సంరక్షించాలంటే రైతులకు, స్థల యజమానులకు ప్రయివేటు వ్యక్తులకు మాత్రమే బాధ్యత ఉంటుందా...! ప్రభుత్వ స్థలాల రక్షణ కోసం వారు మాత్రమే మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్ కార్యాలయల చుట్టూ తిరిగి విసిగి వేసారెలా మరియు ప్రజలే రక్షణ కల్పించాలన్నట్టుగా ఈ పోర్టల్ నిబంధనలు ఉన్నాయి తప్ప రికార్డులను అనుసరించి అధికారులు ప్రభు త్వ స్థలాలు రక్షించుకొనే అవసరం లేనట్టుగా పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో ఒక ఖమ్మంను నమూనాగా తీసుకొంటే జిల్లా వ్యాప్తంగా లక్ష అప్లికేషన్లు రాగా ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో సుమారు 40.వేల అప్లికేషన్లు రాగా అందులో దాదాపు నాలుగోవ ంతుకు పైగా 11.వేల అప్లికేషన్లు ముందుగానే నిషేధిత జాబితాలో చూపి పీజ్ సమాచారం ఇవ్వలేదు.మిగిలిన అప్లికేషన్లకు కూడా వేలాదిమందివి పీజు రాకముందు కొన్ని పీజు చెల్లించిన తదుపరి కొన్ని ప్రొహిబిషన్ లో చూపారు.ఇన్ని అభ్యంతరాలు ఇబ్బందుల మధ్య స్థల యజమానులు కార్యాలయాలకు చుట్టూ తిరిగినా ఆశించిన స్పందన కరువవండంతో రిబెట్ కోల్పోవడమే కాక ప్రభుత్వ ఆదాయానికి సైతం గండి పడుతోంది.ప్రొహిబిషన్ పేరుతో ప్రజల్ని ఎంత గందరగోళంకి ఇబ్బందులకి గురి చేస్తున్నారో ఒక చిన్న ఉదాహరణ ఖమ్మం నగరం వెలుగుమట్ల రెవిన్యూ లోని 142. సర్వే నంబరులో 22.ఎకరాలు ఉండగా అందులో కేవలం 21.కుంటలు మాత్రమే కెనాల్ కొరకు ప్రభుత్వం సేకరణ జరిపింది. కానీ మిగిలిన 21.19 ఎకరాల్లో ఉన్న సుమారు 250 స్థలాలను నిషేధిత (ప్రొహిబిషన్) జాబితాలోనే చూపారు.ముందు రోడ్ ఉండి మిగిలిన మూడు వైపులా ఇండ్లకు మున్సిపల్ అధికారులు పర్మిషన్లు ఇచ్చిన దగ్గర కూడా కొన్ని వేల అప్లికేషన్లునిషేధిత జాబితాలోకి చూపారు కొన్ని చోట్ల ఇంకొన్ని విచిత్రాలు జరిగాయి. ఒకే సర్వే నంబర్ లో కొన్ని స్థలాలు ప్రొహిబిషన్ లో పడగా పక్కపక్కనే మరికొన్ని పీజ్ జాబితాలోకి వచ్చాయి.అనేక అప్లికేషన్లు మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి అన్ని ఎన్ఓసి లు తెచ్చుకున్నాక పోర్టల్ సాంకేతిక ఇబ్బందులంటూ మరల మొదటికి వస్తుంది.ఇన్ని వేలమంది యజమానుల స్తలాలు ప్రత్యక్షంగా పరిశీలించి పీజులు వేసేందుకు మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలలో సరిపడ సిబ్బంది లేరువేలాదిమంది స్థల యజమానులు క్రమబద్ధీకరణకు పీజులు చెల్లించాలని ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు 25% రిబెట్ కు అవకాశం కల్పించినప్పటికి మున్సిపల్ రెవిన్యూ ఇరిగేషన్ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసుగెత్తి పీజులు కట్టడానికి దారి,దరి దొరకక ప్రజలు హడలెత్తి పోయి చెల్లింపు జోలికి వెళ్లడం మానేస్తున్న పరిస్థితి.పోర్టల్ నిర్వాహకులు నిషేధిత జాబితా ప్రకటించక ముందే రెవిన్యూ, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ శాఖల నుంచి ప్రభుత్వ స్థలాల రికార్డులను సేకరించి క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలు ఇస్తే ఇన్ని వేలమంది ఈనాడు ఇబ్బందుల పాలు కావాల్సిన అవసరం ఉండేది కాదుఅలా చేయకుండా ప్రభుత్వ స్థలాలు రక్షించాల్సిన పూర్తి బాధ్యత ఎన్ఓసి ల పేరుతో ప్రయివేటు స్థల యజమానులకు అప్పగించి అధికారులు మాత్రం మాకేం సంబంధం లేదన్నట్టు కళ్ళు అప్పగించి చూస్తున్నారు.ఇలా కాకుండా ప్రజల ఇబ్బందులు తప్పించి ప్రభుత్వ ఆదాయం రావాలంటే ఇంత లోపభూయిష్టంగా పోర్టల్ నిర్వహిస్తున్న నిర్వాహకులు వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకొని అన్ని సక్రమంగా ఉండి కూడా నిషేధిత జాబితాలోకి వెళ్లిన వేల అప్లికేషన్లకు వెంటనే పీజులు మదింపు చేసి రిబెట్ సౌకర్యం పొందేలా చేయగలగాలి అలా చేస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే పాట్లు తప్పుతాయి.

వ్యాసకర్త , చిరుమామిళ్ల నాగేశ్వరరావు , ఖమ్మం

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

### -టిడిపి ఖమ్మం నగర కమిటీ పిలుపు

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్



మే 27 ఖమ్మం నగరం తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి ఈనెల 28న ఘనంగా జరపాలని ఆ పార్టీ పార్లమెంట్ అడాహాక్ కమిటీ సభ్యులు వద్దె%శీ% విజయ్ తెలియజేశారు. ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్ లో అన్నగారి జన్మదిన వేడుకలు ఘనంగా చేయాలని అన్నారు.ఈ నెల 27,28,29 తేదీల్లో కడపలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అలాగే యువ మంత్రి వర్యులు లోకేష్ బాబు నేతృత్వంలో తెలుగువారి పండగ మహానాడు ఘనంగా జరుపుకుంటున్నామని దానిలో భాగంగా ఖమ్మం నగర కమిటీ పరిధిలోని అన్ని డివిజన్ లలోని కార్యకర్తలు ఆ మహనీయుని జయంతి ని ఘనంగా జరపుకోవాలని వారు కార్యకర్తలను కోరారు. మరియు జెండా ఎగురవేసి ఆ మహనీయునికి ఘన నివాళులుఅర్పించాలని.అలాగే తెలుగుదేశం అధినేత జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు చేస్తున్న అభివృద్ధి పార్టీ చేసిన చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు

## పట్టణంలో ఉయ్యూరి శ్రీ వ్యాల్ జన్మదిన వేడుకలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 27 :**
పట్టణంలో మంగళవారం స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ఉయ్యూరి శ్రీవ్యాల్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ వేడుక సందర్భంగా కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ఎంపీడీఓ చంద్రశేఖర్ పంచాయతీ ఈఓ నాగేశ్వరావు వాలంటీర్ల ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్ స్కూల్ నందు శ్రమదానంలో బాగంగా క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించడం జరిగింది గవర్నమెంట్ హాస్పటల్ నందు డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో 50 మందికి బ్రెడ్, ఆపిల్,అరటి పళ్ళు రోగులకు పంపిణీ చేయడం జరిగింది అదే విదంగా కల్లూరు బస్టాండ్ నందు ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం చేశారు అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయం నందు కుటుంబ సభ్యులు అందరూ



కలిసి శ్రీ వ్యాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని పుచ్చకాయ కట్ చేసి ఆనందంతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నెహ్రూ చౌక్ లోని జవహర్ లాల్ నెహ్రు విగ్రహానికి ఘన నివాళి

### -అర్పించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్.**

స్థానిక జూబ్లీ క్లబ్ దగ్గరలోని సర్కిల్లో గల నెహ్రూ చౌక్ నందు ఉన్న దివంగత తొలి ప్రధాని, స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 46 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ దేశంలో శాంతి సౌభ్రాతృత్వాలు పెంపొందిట్టందుకు కృషి చేశారని, తన ఆస్తిపాస్తులు అన్ని వదిలేసి దేశ స్వాతంత్రం కోసం కృషి చేశారని, తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం భారతదేశాన్ని సెక్యులర్ దేశంగా ఉంచేందుకు మరియు బడుగు బలహీన వర్గాల అందరికీ సమాన హక్కులు కల్పించడానికి అందరికీ విద్య వైద్యం అందించడానికి వారు అనేక సంస్కరణలు చేపట్టారని పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని చాచా నెహ్రూ బాటలో నేటి యువత అన్ని రంగాల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు గమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య. కార్పొరేటర్ రాపర్తి శరత్, ఏ బ్లాక్ అధ్యక్షులు బాల గంగాధర్ తిలక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి ,కన్నం ప్రసన్న కృష్ణ, నాళం సతీష్ డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి, షేక్ జానీ, సేవాదళ్ నాయకులు గౌస్ మరియు నాయకులు బాణాల లక్ష్మణ్ అల్లె సాయి కిరణ్, బాలిని శ్రీనివాస్, యూసఫ్, ఫరీద్, రేగు లింగస్వామి, మండవ జానీ, కాటం యాదయ్య, శనిగరం ఉప్పలయ్య, బాల్దె నాగేశ్వరరావు, కన్నం రమేష్ తుపాకుల మధు, ఎమ్మె రామకృష్ణ, మేచిన రామకృష్ణ, శ్రీశైలం, పాలకుర్తి నాగేశ్వరరావు, మరియు మహిళలు స్థానికులు పాల్గొన్నారు.





# భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి...

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -భవిత కేంద్రాల నిర్వహణ, బడి బాట లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం (సూర్య బ్యూరో):**






జిల్లాలోని భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు, 14 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రాబోయే 20 రోజుల్లోపు 8 భవిత కేంద్రాల్లో టాయిలెట్లు, వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆకర్షణీయ పెయి ంటింగ్ వేయాలన్నారు. కేంద్రానికి కావాల్సిన పరికరాలు సమకూర్చాలన్నారు. ఎంత మంది పిల్లలకు రవాణా సౌకర్యం కావాలో గుర్తించి, రవాణా సౌకర్యానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో బడి బాట కార్యక్రమం పకడ్బందీగా కార్యాచరణ చేయాలన్నారు. జీరో నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనపై చైతన్యం తేవాలన్నారు. పాఠశాలల్లో మిగులు వసతుల కల్పన పనులు వెంటనే చేపట్టాలన్నారు. రి పెయింటింగ్, టాయిలెట్లు, సుందరీకరణ పనులు ఉంటే బడి బాట కార్యక్రమానికి ముందే చేపట్టాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రుచి శుచికరమైన భోజనం పిల్లలకు అందేలా చూడాలన్నారు. సిబ్బంది, పిల్లలతో కలిసి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, సీఎంఓ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# మదన్ లాల్ మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

### -మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సయ్యద్ సాదిక్ అలి..

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**

వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బాణోత్ మదన్లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ లో గల మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, బడుగు బలహీన వర్గాలకు ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు.



# టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మృతి పట్ల సంతాపం తెలిపారు

### పిఎసిఎస్ ఎదులాపురం మరియు టిఆర్ఎస్ నాయకులు రూరల్ మండలం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం జిల్లా గిరిజన ముద్దు బిడ్డ, వైరా మాజీ శాసనసభ్యులు, వైరా నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ మధన్ లాల్ గారు హఠాన్మరణంచెందడం చాలాబాధా కారం, ఆయనగారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారికుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపన్ని తెలియజేస్తున్నాను జరుపుల లక్ష్మణ్ నాయక్ చైర్మన్పి ఏ సి యస్ ఏదులాపురం మరియు బి ఆర్ యస్ మండలనాయకులు ఖమ్మం రూరల్ మండలం.




# నిబద్ధత గల నాయకున్ని కోల్పోయాం

### -మదన్లా లక్కు సిపిఐ నేతల నివాళి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**



ఖమ్మంజిల్లా రాజకీయాల్లో ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి నిబద్ధతతో పని చేసే ప్రజా నాయకున్ని కోల్పోయామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. గుండెపోటుతో మరణించిన మదన్లాల్ మృతదేహానికి బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ జిల్లా రాజకీయాలకు మదన్లాల్ మృతి తీవ్ర నష్టమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

# మదన్ లాల్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**

వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గతంలో వైసీపీ, బీఆర్ఎస్ లో ఉన్నపుడు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మదన్ లాల్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్ధించినట్లు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, సహకార జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం ఖమ్మం నగరంలోని 21 డివిజన్లో కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీష అంజి రెడ్డి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ హఠాన్మరణం

**-హైదరాబాద్ ఏజిఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**-పార్థివ దేహాన్ని స్వగ్రామం ఈర్లపూడి కి తరలింపు**

**- నేడు జరగనున్న మదన్ లాల్ అంత్యక్రియలు**

**-సంతాపం తెలిపిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ (62)మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఖమ్మం పట్టణంలోని మదన్ లాల్ నివాసంలో తెల్లవారు జామున ఛాతి నొప్పి రావడంతో ఒకసారిగా కుప్పకూలారు. కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మదన్ లాల్ తుది శ్వాస విడిచారు.మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ 1963 మే 3న రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో జన్మించారు. ఉస్మానియా యూనివర్శిటీలో బిఏ పూర్తి చేసారు.వైరా నియోజకవర్గం నుంచి 2009లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి సీపీఐ అభ్యర్థి చంద్రావతి చేతిలో ఓటమి చవిచూశారు.2012లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.అనంతరం జరిగిన 2018, 23 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు ఓటమిపాలయ్యారు.ప్రస్తుతం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్ గా ఉన్నారు.వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండల అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించారు.మండల పరిధిలోని ప్రజలతో మమేకై వారి సమస్యలను పరిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ హఠాన్మరణం పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు దిబ్బంతి చెందారు. ఆయన మరణం పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు. మదన్ లాల్ పార్తివదేహాన్ని ఆయన అభిమానులు, ప్రజల సందర్శనార్థం స్వగ్రామం ఈర్లపుడికి తరలించారు. మదన్ లాల్ అంత్యక్రియలను బుధవారం ఉదయం ఈర్లపుడిలొ నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

## -టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)-**

రెండు రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశిం చారు. మంగళవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఇంకుడు గుంతల నిర్మాణం, బయోచార్ ఎరువుల తయారీ పై రైతులకు అవగాహన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో రూ 50వేలు నుండి రూ 4లక్షల రుణ సహాయం వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలు స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలతో అర్హుల జాబితా రూపొందించాలన్నారు. రానున్న రెండు రోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి త్వరితగతిన అర్హుల జాబితా రూపొందించాలన్నారు. ఇంకా ఎక్కడైతే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన మిగిలి ఉన్నాయో వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జల్ సంచాయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టామన్నారు. అదేవిధంగా ఇంకా ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న వర్షాకాలంలో ఒక్క చుక్క వర్షపు నీరు కూడా వృధాగా పోకుండా ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా ఉంట ౦ందని అవగాహన కల్పించాలన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత చుట్టూ జూన్ నెలలో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతలు చెట్టు గానుగ, మందారం వంటి మొక్కలను విస్తృతంగా నాటాలని అధికారులను ఆదేశించారు.అధికారులు రైతులకు బయోచార్ తయారీ, ఉపయోగాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బయో చార్ తయారీ కోసం గుంత త్రవ్వి దానిలో చెక్క, ఆకులు వంటివి కాల్చడం ద్వారా మంచి నాణ్యమైన బొగ్గు భవిస్తుందని వాటిని ఆవు మూత్రం, పేడలో రెండు నెలలపాటు ఉంచితే మంచి ఎరువు తయారవుతుందని దీని ద్వారా భూమి సారవంతం అవ్వడమే కాకుండా ఎటువంటి రసాయనిక పదార్థాలు లేకుండా అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. మండల, పంచాయతీ అధికారులు తమ పరిధిలోని ఓపెన్ ప్లాట్లలో ఉన్న చెట్లు తొలగించి జామాయిల్ మొక్కలు నాటాలి అన్నారు దీని ద్వారా, మరుగు, పారిశుద్ధ్య కార్మికుల శ్రమ తగ్గుతుందన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉన్న పడిపోయిన చెట్లను ఉపయోగించి బయోచార్ పద్ధతి ద్వారా ఎరువులు తయారు చేస్తే రైతులు వారి వద్దకే వచ్చి నిర్ణీత రుసుం చెల్లించి ఎరువు ను కొనుగోలు చేస్తారని దీని ద్వారా అందరికీ ఉపయోగం చేకూరుతుందన్నారు.

# బీసి విద్యార్థులు ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులను సమర్పించాలి

**- జిల్లా బీసి సంక్షేమ అధికారిణి జ్యోతి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

2024-25 సంవత్సరంలో ప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్స్ నందు చదువుతున్న 9వ, 10వ తరగతి బీసీ విద్యార్థులు ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులను సమర్పిం చాలని జిల్లా బీసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా యాభై వేలు, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు మించి ఉండకూడదని, మీసేవ ద్వారా తహసిల్దార్ చే జారీ చేయబడిన ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బీసీ కుల దృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్ కాపీ లతో విద్యార్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ %http://telanganaepass.cgg.gov.in%. ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు తమ ఆన్ లైన్ దరఖాస్తు ప్రింట్ తీసుకొని, జిరాక్స్ సర్టిఫికెట్లను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా బిసి సంక్షేమ అధికారి కార్యాలయం కార్యాల యం, రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ ఎస్ -30, వెంకటాయపాలెం నందు సమర్పించాలని బీసి సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంటర్నేషనల్ యోగ సెలబ్రేషన్ డే

**-యోగ ప్రయోజనాలను వివరించిన యోగ టీచర్ ప్రమీల**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఇంటర్నేషనల్ యోగ సెలబ్రేషన్ డే నిర్వహించారు.యోగ టీచర్ ప్రమీల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది,ఆశా లకు యోగ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఆశాలు తమ గ్రామస్థాయిలో ప్రజలకు యోగ చేయడం వల్ల కలిగేటువంటి ఉపయోగాలను వివరించి,యోగా ఆసనాలు చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించాలని యోగ టీచర్ ప్రమీల సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ తేజశ్వి,యునాని డాక్టర్ రాజేందర్, ఆయుర్వేదిక్ డాక్టర్ శ్రీదేవి,సిహెచ్ఓ రామకృష్ణ,వైద్య సిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సామర్థ్యాలు, సామాజిక చైతన్యం కల్గించాలి

**-డిఈ ఓ వెంకటేశ్వరాచారి ,డిఎస్ పి సతీష్ కుమార్**



**పాల్వంచ :సూర్య(మేజర్ న్యూస్) -**

ఉపాధ్యాయులందరూ విద్యార్థులలో సామర్థ్యాలు పెంపొందింస్తూ మరో వైపు వారిలో సామాజిక చైతన్యం కల్గించాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి ,పాల్వంచ డిఎస్ పి ఆర్ .సతీష్ కుమార్ లు ఉపాధ్యాయులను కోరారు .మంగళవారం పాత పాల్వంచ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరగుతున్న బయోలాజికల్ సైన్స్ టీచర్ల రెండో స్పెల్ ఐదు రోజుల శిక్షణ తరగతులకు ముఖ్య అతిధులుగా హాజరై వారు మాట్లాడారు. టెక్నాల జీని ఉపయోగించుకొని బోధనలో నూతన పద్ధతులు అవలంబించాలని సూచించారు. డిఎస్ పిపోక్సో ,మానవ అక్రమ రవాణా ,డ్రగ్స్ వినియోం సైబర్ నేరాలపై పై అవగాహన కల్పించారు.అనంతరం డిఈ ఓ,డిఎస్పి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ పద్మలత ,ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు, కవిరత్న సురేష్ బాబు తోటమల్ల ,డిఆర్ పిలు ఎడారి ప్రకాష్ ,పరమయ్య ,జయబాబు ,కమలాకర్, తదితరులు పాల్గొన్నారు .

# మాజీ ఎమ్మెల్యే బానోతు మదనలాల్‌కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ

**- అజయ్ కుమార్ ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర..**





**వైరా-సూర్య(మేజర్ న్యూస్) -**

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదనలాల్ ఈరోజు ఉదయం అనారో గ్యంతో మృతి చెందారు.ఖమ్మం కవిరాజ్ నగర్ వారి నివాసం నందు మదనలాల్ బౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర..కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. వీరితో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,మాజీ జడ్పి చైర్మన్ లింగాల కమలరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ rjc కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాఘచంద్రారెడ్డి, నగర అధ్యక్షుడు నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మండల అధ్యక్షుడు వీరునాయక్ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే మృతి పట్ల కల్లూరు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ తీవ్ర సంతాపం

వైరా – సూర్య మేజర్ న్యూస్



వైరా మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బానోత్ మదన్ లాల్ మంగళవారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందటం పట్ల కల్లూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ కమిటీ తీవ్ర సంతాపం, విచారం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాట్లాడుతూ మదన్ లాల్ ప్రజా సేవ కొరకు సర్పంచ్ స్థాయి నుండి, వైరా ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగారని, ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని, 2014 లో ఎమ్మెల్యే గా విజయం సాధించాలని, రెండు మార్లు అదే నియోజకవర్గం నుండి ఓటమి పాలు అయ్యారని తను నమ్ముకున్న ప్రజలను వదిలి వెళ్ళలేదని, ప్రజా సంకల్పంతో, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వంతో ప్రజల తరపున పోరాడారని, అన్నారు, వారి పవిత్ర ఆత్మ కు శాంతి కలగాలని, కోరుకుంటూ కుటుంబ సభ్యుల కు, మండల కమిటీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అనంతరం మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయన మరణం ఖమ్మం జిల్లా పార్టీ కి తీరని లోటు అని అన్నారు, సంతాపం తెలిపిన వారి లో ప్రముఖులు మాజీ ఎంపీపీ సభ్యులు బీరవల్లి రఘు సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కల్లూరు సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, మాజీ జడ్పీటీసి లు లక్కినేని రఘు, మండల బి ఆర్ ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ మేకల కృష్ణ, కల్లూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, జిల్లా మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్, షేక్ కబ్లి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్, సొసైటీ అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, అంజయ్య,ఎస్సీ సెల్ ఎస్టీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, ఉబ్బన వెంకటరత్నం , అజ్మీర జమలయ్య, సయ్యద్ రావుఫ్, జర్పుల రాములు, కనకారావు,మాజీ సర్పంచులు లక్కినేని నీరజ, నందిగాం ప్రసాద్, గొల్లమందల ప్రసాద్, సింగి సాల పద్మా ప్రసాద్, రాయి సూర్యనా రాయణ, కళ్యాణం కొండలరావు, సత్యనారాయణ రెడ్డి, అనుష వెంకట్ రెడ్డి, శ్రీనివాసరావు, కువ్వారపు విజయరావు, నామ వెంకటేశ్వరరావు, కుక్క అంజన్ రావు, దేవరపల్లి అరుణ నాగ ప్రసాద్, మాన్ సింగ్, వీరయ్య, మండల నాయకులు పెద్ద బో యిన మల్లేశ్వరరావు దేవరపల్లి భాస్కర రావు, షరాబు వెంకటేశ్వరావు, కట్ట ఆర్లప్ప, జయ బాబు రెడ్డి, అచ్చయ్య, దొడ్డపునేని రవి, వల్లభనేని రవి, పైళ్ల విశ్వనాథం, కావేటి. నరసయ్య, నరసింహారావు, వేము కృష్ణ ఉప్పు.సుబ్బారావు, రాచమల్ల నాగేశ్వరావు, చారు గుండ్ల సందీప్, బానోతు కృష్ణ, కళ్యాణ కిషోర్,దార్ల నరసింహారావు, అంజి, ఖమ్మంపాటి రమేష్, ఖమ్మం పాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కాసుమల్ల పావనం, ఇర్ఫాన్, ఎనుముల రాంబాబు, ఎనుముల శివ, పొట్టూ. కిరణ్, ఇజ్జగాని సురేష్, రామవరపు ప్రసాద్, తల్లపురెడ్డి హ నిమిరెడ్డి, కాటేపల్లి. రజనీకాంత్, ఇంతియాజ్, చల్లగుండ్ల వెంకటేశ్వరావు, బీరవల్లి పురుషోత్తం, కొర్ర రాములు, బొల్లం వెంకటేశ్వర్లు, కొర్ర కృష్ణ, బొగ్గుల. రామి రెడ్డి,మార్తల. పిచ్చిరెడ్డి, నాగిరెడ్డి, నానాజీ, శివ, బానోతు బాబు, నేపాల్ కృష్ణ, లక్ష్మణ్, శ్రీరంగం, శంకర్రావు, మౌర్య, జాహిర్, ల జర్పుల. లీలావతి ల తో పాటు వివిధ గ్రామ పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరదల నివారణకు ముందస్తు ప్రణాళిక

సూర్య ప్రతినిధి ఖమ్మం

రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వరదల ప్రభావానికి లోనయ్యే ప్రాంతాల్లో ముందస్తుగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సంవత్సరంలో వచ్చిన వరదల నేపథ్యంలో, దాని అనుభవాన్ని పరిశీలిస్తూ ఈసారి మరింత మెరుగైన విధంగా స్పందించే ప్రణాళిక రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా, గతంలో ఎఫెక్ట్ అయిన డివిజన్లు, వాటిలో నీటిమట్టం ఎంతవరకు చేరింది, ఎన్ని ఇల్లు ప్రభావితమయ్యాయి అనే వివరాలను అధికారులు సమీక్షించారు. వరద ముంపు ప్రాంతాలుగా గుర్తించిన ప్రతి డివిజన్‌కు ప్రత్యేకంగా ఇన్చార్జ్ ఆఫీసర్లను నియమించనున్నారు. ఆయా అధికారులపై బాధ్యతగా, తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు చేపట్టే విధంగా సమావేశంలో ఆదేశించారు.ప్రతి ఇన్చార్జ్ ఆఫీసర్‌తో పాటు, వార్డ్ ఆఫీసర్, సానిటరీ సూపర్వైజర్‌లను కలిపి ఒక బృందంగా ఏర్పరిచి, వారి పరిధిలోని ప్రతి గృహాన్ని సందర్శించి గతంలో ఎలా ప్రభావితమయ్యిందో వివరంగా డాక్యుమెంట్ చేయాలని ఆదేశించారు. వారం లోగా ఈ గ్రౌండ్ వర్క్ పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా, వరదల సమయంలో ప్రజలను తాత్కాలికంగా ఆశ్రయించేందుకు అవసరమైన రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో మంచినీటి సరఫరా, విద్యుత్, లైట్లు ,ఫ్యాన్లు, కూలర్ ఆరోగ్య పరిరక్షణ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు .అత్యవసర సమయంలో ప్రజలతో సమన్వయం కోసం ప్రతి డివిజన్‌లో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఆ గ్రూపులో డివిజన్ కార్పొరేటర్



యువతను వాలంటీర్లుగా నియమించి, వారికి సరైన శిక్షణ ఇచ్చి, ఫస్ట్ రెస్పాన్స్ టీంలా తయారుచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల అత్యవసర వస్తువులు, సర్టిఫికెట్లు తడవకుండా భద్రంగా తరలించేందుకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అంతేగాక, రిహాబిలిటేషన్ సెంటర్ల సమాచారం ప్రజలకు ముందుగానే తెలియజేసి, వారు ఆ ప్రాంతానికి చేరుకున్న తరువాత నివాసానికి, ఆహారం, ఆరోగ్య సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పునరావాస కేంద్రాల పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా సానిటరీ సూపర్వైజర్లు, హెవీ డ్రైవర్లు నియమించనున్నట్లు తెలిపారు. మొత్తం వ్యవస్థను ఆ డివిజన్ ఇన్చార్జ్ ఆఫీసర్ వార్డ్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారని వివరించారు.కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఆ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణకు ఒక ఇన్చార్జ్ ఆఫీస్ అని కూడా ఏర్పాటు చేయాలని ప్రతిక్షణం ప్రతి నిమిషం కంట్రోల్ రూమ్ లో ప్రతి ఫోన్ కాల్ కి రెస్పాండ్ అయ్యేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారుఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ %డ% టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు

## నూతన తహశీల్దార్‌కు ఘన సన్మానం

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

ఇటీవల బోనకల్ మండల తహశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం రమాదేవిని మంగళవారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమెకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహశీల్దార్ రమాదేవిని కోరారు. పాలనకు పార్టీ తరపున అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ



జెడ్పిటిసి బానోతు కొండ, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీను, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వేమూరి ప్రసాద్, ఎనిగండ్ల మురళి, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రవీంద్రబాబు, మూడవత్ సైదా, కంచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో మదన్‌లాల్ మృతికి బీఆర్ఎస్ నివాళ్లు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే27)వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మృతితో కారేపల్లి మండలం బీఆర్ఎస్ శ్రేణులలో విషాదచ్ఛాయలు నెలకొన్నాయి. మంగళవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మదన్‌లాల్ చిత్రపటానికి ఉంచిన బీఆర్ఎస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈసందర్బంగా కారేపల్లి మండలానికి మదల్‌లాల్‌తో ఉన్న అనుబంధాన్ని, ఆయన చేసిన అభివృద్ధిని నాయకులు గుర్తుచేసుకున్నారు. అభివృద్ధి కోసం మంత్రులు,ముఖ్యమంత్రుల స్థాయి నేతలతో పాటు, ఉన్నతాధికారులకు కలిసి విన్నవించే చొరవ ఆయనను ఉన్నత స్థాయిలో నిలిపిందని నాయకులు కొనియాడారు. ఆయన మృతి జీర్ణించుకోలేక పోతున్నట్లు వాపోయారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మృతికి నివాళ్లు అర్పించారు. వివిధ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మృతికి నివాళ్లు అర్పించారు. నివాళ్లు అర్పించిన వారిలో తోటకూరి పిచ్చయ్య, రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేష్, ముత్యాల సత్యనారాయణ, అడప పుల్లారావు,నర్సింగ్ శ్రీనివాసరావు, ధరావత్ మంగీలాల్,ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, షేక్ గౌసుద్దీన్, జడల వెంకటేశ్వర్లు-వసంత, ఇస్లావత్ బన్సీలాల్, తాత వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకట అప్పారావు, కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, తలారి చంద్ర ప్రకాష్, పగడాల మంజుల, బానోతు దేవ్లానాయక్, పెద్ద బోయిన ఉమాశంకర్, గుగులోతు చిన్న నాయక్.మాలోత్ శకుంతల-కిషోర్,బానోతు పద్మావతి, ఇమ్మడి తిరుపతిరావు-రమాదేవి, వై.ప్రకాష్,జానకి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## సీఎం సహాయ నిధి... పేదలకు పెన్నిధి

– జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. కోట రాంబాబు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని కోట రాంబాబు అన్నారు. మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మంగళవారం డాక్టర్ కోట రాంబాబు చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రభుత్వం అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని వివిధ ద గ్రామాలకు చెందిన లబ్దిదారులకు రూ. 11లక్షల విలువచేసే చెక్కులను కోటా రాంబాబు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం అందించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావులు ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరు లక్ష్మీనరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, నాయకులు నల్లమోతు సత్యనారాయణ, బండి వెంకటేశ్వర్లు, కన్నేటి సురేష్, బోయినపల్లి మురళి, సాధినేని రాంబాబు, చంద్ర వెంకటరావు, నరసయ్య శాస్త్రి, చిగురుపాటి కృష్ణ, గాలి కృష్ణ, తూళ్లూరు రామయ్య, తుళ్ళూరు వెంకటేశ్వర్లు కమతం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్‌కు ఘన సన్మానం




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర రూరల్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న శంకర్ కుమార్ ను రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి స్థానిక సిబ్బందితో కలిసి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. కొత్త ప్రాంతంలో కూడా మంచి గుర్తింపు సంపాదించాలని ఆకాంక్షించారు. మండలంలో చేసిన సేవలకు గుర్తింపుగా శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఆంధ్రజ్యోతి విలేఖరి యనమాల విజయ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా...



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన ప్రముఖ ఆంధ్రజ్యోతి విలేఖరి యన మాల విజయ్ ఇటీవల అనారోగ్య పాలుకాగా వారి నివాసంలో వారిని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# తెలంగాణ ఉద్యమకారుడు నరేష్ కు ఆర్థిక సాయం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



వైఎస్ఆర్ నగర్ కు చెందిన మంచికంటి నరేష్ (55) కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి దెబ్బలు తగిలి చికిత్స పొందుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్,కమిటీ సభ్యులు వైఎస్ ఆర్ నగర్ లో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం చేసి మీకు మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు, బిసి సంఘ నాయకులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ వారి వెంట నాయి బ్రాహ్మణ నగర కమిటీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సామాన్య ప్రజల తహశీల్దార్ 'పున్నం చందర్'

- పున్నం చందర్ - పూర్ణిమ దంపతులకు ఘన సన్మానం
- అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు
- మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మహోత్సవం



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

గత రెండు సంవత్సరాలుగా సుదీర్ఘంగా బోనకల్ మండల తహశీల్దార్ గా పనిచేసి మండల ప్రజల మనలను పొందిన బదిలీ తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు మాట్లాడుతూ బోనకల్ మండల తహశీల్దార్ గత రెండు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వర్తించిన అనిశెట్టి పున్నం చందర్ తన విధుల పట్ల అంకితభావంతో పనిచేసి సామాన్య ప్రజల తహశీల్దార్ గా గుర్తింపు పొందారని కొనియాడారు. పాలనలో రాజకీయాలకు అతీతంగా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. నిత్యం వివిధ పనులపై కార్యాలయానికి గ్రామాలను నుంచే ప్రజలకు ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుండి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేయడంలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలకు చేరవేయడంలో తన వంతు కృషి చేశారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ బాధిత ప్రజలకు అండగా ఉండి వారిలో ధైర్యాన్ని నింపేవారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అన్ని గ్రామాల ప్రజలతో, నాయకులతో మమేకమై వారి భాగస్వామ్యంతో పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం సఫలీకృతుడైనారన్నారు. బదిలీలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేసేందుకు పైలట్ ప్రాజెక్టు కింద బోనకల్ మండలాన్ని ఎంపిక చేయగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకొని రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించి విజయవంతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. తహశీల్దార్ ఎం రమాదేవి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో విధులు నిర్వర్తించడం వల్లే బదిలీ తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారన్నారు. పలువురు వక్తలు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బోనకల్ ప్రెస్ క్లబ్ సీనియర్ పాత్రికేయులు పున్నం చందర్ మండలంలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. బదిలీ తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, పూర్ణిమ దంపతులను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ ఎం రమాదేవి సిబ్బంది, బోనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సురభి వెంకన్న, యార్లగడ్డ శ్రీనివాసరావు లు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ దంపతులను ఘనంగా సన్మానించారు. పలు పార్టీల నాయకులు, డీలర్లు ఆత్మీయ వీడ్కోలు మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, బిఆర్ఎస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ జడ్పిటిసిలు బానోతు కొండ, సుధీర్ లు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేష్, నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, బీపీ నాయక్, చేబ్రోలు వెంకటేశ్వర్లు, పాసంగులపాటి కోటేశ్వరరావు, యర్రం శెట్టి సుబ్బారావు, నిమ్మ తోట జనప్రియ కుమార్, భూక్య భద్రునాయక్, భాగం నాగేశ్వరరావు, బంధం శ్రీను, వేమూరి ప్రసాద్, ఇరుగు జ్ఞానేశ్, గిర్దావర్ లు గుగులోతు లక్ష్మణ్, నవీన్ కుమార్, మైథిలి సీనియర్ పాత్రికేయులు తేనె వెంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మం తమ్మారపు వెంకటేశ్వర్లు, రేగళ్ల శ్రీనివాసరావు, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.







# ఆకస్మిక మరణం వైరా నియోజకవర్గానికి తీరని లోటు.. టీఆర్ఎస్ శ్రేణులు

- వైరా రింగ్ రోడ్ సెంటర్లో మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు
- రింగ్ రోడ్ సెంటర్ నుండి పాత సెంటర్ వరకు భారీ ర్యాలీ

**వైరా సూర్య మేజర్ న్యూస్**



వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ ఇంచార్జ్ బానోత్ మదన్లాల్ ఆకస్మిక మరణం వైరా నియోజకవర్గానికి తీరనిలోటని టిఆర్ఎస్ నాయకులు అన్నారు వైరా పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం వైరా రింగ్ రోడ్ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైరా శాసనసభ్యులుగా బానోతు మదన్లాల్ వైరా ప్రాంత అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేశారని అదేవిధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని వైరా నియోజకవర్గంలో వైరా కొణిజర్ల కారేపల్లి ఏన్కూరు జూలూరుపాడు మండలాల అభివృద్ధికి తనదైన ముద్రవేశారని అన్నారు వైరా నియోజకవర్గంలో రజబలి తర్వాతకి వైరా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలిచే అంత స్థాయి నాయకుడు మదన్ లాల్ అని అన్నారు ఆయన ఆకస్మిక మరణం వైరా నియోజవర్గానికి తీరనిలోటు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ కట్ల కృష్ణార్జున రావు వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములుమాదినేనిదుర్గాప్రసాద్ కామినేనిశ్రీనివాసరావు తన్నీరు నాగేశ్వరావు లగడపాటి ప్రభాకర్ రావు రంగ సత్యనారాయణ పుప్పాల అనంతరామయ్య షేక్ బాషా వనమా విశ్వేశ్వర రావు మిట్టపల్లి సత్యంబాబు మిట్టపల్లి కిరణ్ కొత్త వెంకటేశ్వరరావు మాదినేని లక్ష్మణరావు లాల్ అహ్మద్ కారుకొండ బోస్ భక్తుల లింగారావు భక్తుల వెంకటేశ్వర్లు పల్లెపురము వెంకటేశ్వరావు ఏదునూరి శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం!

**-పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం**

**-టిఎస్ యుటిఎఫ్ కామేపల్లి మండల కమిటీ పిలుపు.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. మంగళ వారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను స్థానిక యల్లందు రోడ్ నందు జెండా ఊపి చావ.దుర్గా భవాని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి పది రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని చావ.రవి పిలుపునిచ్చారు.మండలం లో పండితా పురం, కామేపల్లి ముచ్చర్ల గ్రామాల లో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార జాతాలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు, నాయకులు యం నరసింహారావు,నల్లమోతు శ్రీనివాసరావు,జక్కుల వెంకటేశ్వర్లు వేణు,ధర్మసోత్.నాగేశ్వరరావు, పినపాక.సురేష్, పాల్గొన్నారు.

# బాణోత్ మదన్ లాల్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

**-మదన్ లాల్ మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు**

**-మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ నందు ఉన్న మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని, ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్, గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని నామ తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని నామ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, బత్తుల శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, రాంబాబు, నరేష్ తదితరులు ఉన్నారు.

## మదన్ లాల్ మరణం బాధాకరం

**-డాక్టర్ కాపామురళీకృష్ణ**

**వైరా సూర్య మేజర్ న్యూస్**



వైరా మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బానోతు మదన్ లాల్ మృతి పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వైరా లయన్స్ క్లబ్బుల ప్రతినిధులు అధ్యక్షులు ప్రగాఢ సంతాపం తెలియజేశారుమదన్లాల్ అనేక సంవత్సరాలుగా ప్రజల పట్ల నిబద్ధతతో స్నేహ దృక్పథంతో పని చేశారని రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని ఆయన నియోజవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన మృతి పార్టీకి కార్యకర్తలకు తమ గిరిజన సమాజానికి తీరనిలోటని మురళీకృష్ణ అన్నారు వారి మరణం నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని అన్నారు అనంతరం మదన్లాల్ పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు వైరా లయన్స్ క్లబ్ ల అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ లగడపాటి ప్రభాకర్ రావు ఉండ్రు శ్యాంబాబు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కట్టా కృష్ణార్జునరావ్ పులి కృష్ణ అర్జునరావు ఉయ్యూరు రామకృష్ణ ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత లయన్స్ క్లబ్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ నల్లమోతు లక్ష్మీనారాయణ ఏపూరి రాజారావు అబ్బూరి రమేష్ పుప్పాల అనంతరామయ్య ఏడు నూతల బుచ్చి రామారావు మిట్టపల్లి సత్యంబాబు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు చింతోజు నాగేశ్వరరావు తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు

## మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు నివాళులర్పించిన లింగాల రవికుమార్

**వైరా సూర్య మేజర్ న్యూస్**



వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ ఆకస్మిక మృతి పట్ల బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ బాధాతప్త హృదయంతో ఖమ్మంలో మదన్ లాల్ భౌతికకాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే మదన్ లాల్ మృతి వైరా నియోజకవర్గానికి ఖమ్మం జిల్లా ప్రజలకు తీరనిలోటని లింగాల రవికుమార్ అన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు వేలాదిమంది ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రముఖులు మదన్ లాల్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు

## మదన్ లాల్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ పరామర్శ

**– ధైర్యంగా ఉండాలని కుమారుడు మృగేందర్ లాల్ కు ఓదార్పు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



హఠాన్మరణం పాలైన మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి వర్యులు కేసీఆర్ పరామర్శించారు. ఆయన కుమారుడు ఐఏఎస్ హెూదాలో కోయంబత్తూరు జీఎస్టీ జాయింట్ కమిషనర్ గా పని చేస్తున్న మృగేందర్ లాల్ ను ఫోన్లో ఓదార్చారు. సంఘటన జరిగిన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. మదన్ లాల్ ఆకస్మిక మరణం తనను తీవ్రంగా కలచి వేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ ఫోన్లో ఓదార్పునిచ్చారు.

# పకడ్బందీగా 'బడిబాట'

**– ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలి**

**– టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, జి రామకృష్ణ**





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈసారీ పాఠశాల ప్రారంభానికి ముందు బడిబాట కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి చేయాలి. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించాలి. బడిబాట కార్యక్రమంలో రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచడం, గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేస్తారు.దీనిలో భాగంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, జి రామకృష్ణ సోమవారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ప్రచార జాత మండల పరిధిలోని సిరిపురం కృష్ణాపురం మధిర హరిజనవాడ మడుపల్లి దెందుకూరు గ్రామాల్లో కొనసాగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదం డ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపు స్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. ఏ వినోద్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్యజిల్లా కమిటీ సభ్యులు యు నాగేశ్వరరావు, మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి చెన్నయ్య, కార్యదర్శులు వి కొండలరావు, ఎండి రఫీ, ఎస్.కృష్ణాంజనేయులు, డీ భాస్కర్ రావు, ఎం శ్రీనివాసరావు, డి శివాజీ, పఠాన్ బాజీఖాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మడుపల్లి ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు, ఉపాధ్యాయులు రామచంద్రరావు, ప్రాథమిక పాఠశాల మడుపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎన్ జానకి దేవి, సిరిపురం ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవకు సిద్దమైన ఖమ్మం మహిళా మార్ట్....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు**

**-మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా అవసరమైన కార్యచరణ**

**-సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ప్రారంభ ఏర్పాటు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహిళా సంఘాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఖమ్మం మహిళా మార్ట్ బుధవారం మంత్రులచే అధికారంగా ప్రారంభోత్సవంకు సంసిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వెల్లడించారు.మంగళవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులోని ఖమ్మం మహిళా మార్ట్ ను సందర్శించి మంత్రులచే ప్రారంభోత్సవ ఏర్పాటు పనులను పరిశీలించారు. మార్ట్ లో ఏర్పాటు చేయు ఆర్గానిక్ ఉత్పత్తులు, మహిళలచే చేసిన తినుబండారాలు, బొమ్మలు, ఎక్విప్మెంట్ లపై, ప్రొడక్ట్స్, స్వయం తయారీ ఇతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఖమ్మం బ్రాండ్ మార్క్ ను పరిశీలించారు. మార్ట్ ఆకర్షణీయంగా ఉండే విధంగా కంప్యూటరైజ్ బిల్లు, లోగోల నిర్వహణ పట్ల అధికారులను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ నిర్వహణపై మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని చెప్పారు. మహిళా మార్ట్ లో ఏ.సి. ఏర్పాటు ద్వారా ప్రతి నెలా కరెంట్ బిల్లు అధికంగా వస్తుందని, మహిళా మార్ట్ ప్రారంభించిన తర్వాత నిర్వహణ బాధ్యత స్వశక్తి మహిళా సంఘాలపై మాత్రమే ఉంటుందని, వీటిని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో రిటైల్ బిజినెస్ క్రింద ఏర్పాటు చేస్తున్న వాటిని, వర్షం వచ్చిన కూడా ఇబ్బంది లేకుండా నీడలో కూర్చొనే విధంగా సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, సామాన్లు అందంగా పొందికగా అమర్చాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పీఆర్ ఈఈ మహేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని ఎస్ ఐ నాగుల్ మీరా బదిలీ....

**-చింతకాని నూతన ఎస్సైగా ఎం రవి....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-** చింతకాని పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె నాగుల్ మీరా ఖమ్మం సిసిఆర్బికి బదిలీ అయ్యారు. గత 15 నెలలుగా మండల పరిధిలో శాంతి భద్రతలను కాపాడుతూ మండల ప్రజలకు సేవలందించారు. నూతన ఎస్సైగా యం రవి ఖమ్మం సి సి ఆర్ బి నుండి బదిలీపై చింతకానికి రానున్నారు.

## ఫోటో స్టూడియోల బంద్ విజయవంతం



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** ఫోటోగ్రఫీ వృత్తి కి సంబంధించిన అన్ని రకాల వస్తు ధరల పెరుగుదలకు సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ రేట్లపై కూడా సవరణ చేయాలని మంగళవారం మండల కేంద్రమైన బోనకల్ లో ఫోటో స్టూడియోల బంద్ విజయవంతమైంది. స్థానిక ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ రేట్లు కూడా పెంచాలని ప్లకార్డులను చేతపట్టి బోనకల్ లో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులు చిట్టోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ముడి సరుకు వస్తు ధరల పెరుగుదల వల్ల ఫోటోగ్రాఫర్ల జీవనం అగమ్య గోచరంగా మారుతుందని ఫోటోగ్రఫీ వృత్తిపై ఆధారపడ్డ ఫోటోగ్రాఫర్లకు జీవనభృతికి ఇబ్బందులు తలెత్తకుండా ధరలపై కూడా సవరణ జరిగే చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సారిక చైతన్య, కోశాధికారి కొంగర తిరుపతిరావు, ఉపాధ్యక్షులు కొత్తపల్లి రాజేష్, ఫోటో, వీడియో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సిఫారసుతో పేరుపల్లి వాసి అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ వోసీ పత్రం మంజూరు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు కీమోథెరపీ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) ద్వారా రూ. 2.50 లక్షలకు ఎల్ వోసీ పత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైంది. ఇటీవల కేన్సర్ బాధితుడి కుటుంబ సభ్యులు ఎంపీని కలిసి.. అత్యవసర వైద్య చికిత్స పొందేందుకు తమ వద్ద ఆర్థిక స్థోమత లేదని, ఆదుకోవాలని వేడుకోగా.. వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి హైదరాబాద్ లోని నిమ్స్ లో కీమోథెరపీ చికిత్స కోసం.. ఈ మేరకు రూ. 2,50,000లను మంజూరు చేయించారు. కాగా.. మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎల్ వోసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. చికిత్స విజయవంతం కావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా.. పేరుపల్లికి చెందిన పల్లపు వెంకటేశ్వర్లు, అతడి కుటుంబ సభ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకం.......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-శిక్షణ పొందిన సర్వేయర్లు భూ హద్దులలో రైతులకు న్యాయం చేయాలి, -ల్యాండ్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**
**-టిటిడిసి లో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్లల శిక్షణ కార్యక్రమంలో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టిటిడిసి భవనంలో సర్వే, ల్యాండ్ రికార్డు శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. భూ భారతి చట్టం, భూ సమస్యలపై సమగ్ర అవగాహన, భూ మ్యాప్, నక్షా, భూ హద్దులు తదితర విషయాలపై స్పష్టంగా సర్వేయర్ల అవసరమని వారి విధుల పై అవగాహన కల్పిస్తు కలెక్టర్ వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో లైసెన్ష్ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన వారికి శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇస్తున్నామని వివరించారు. భూభారతి చట్టంలో పొందుపర్చిన సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్ లు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని, లైసెన్సుడ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించనుందని, దీని కోసం కూడా లైసెన్సుడ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు.సర్వేయర్ల శిక్షణలో ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్సుడ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములు లావాదేవీలు జరిగినప్పుడు సర్వే చేసి హద్దులను నక్షాల్లో పొందుపరిచిన తరువాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని దీనివల్ల తగాదాలకు చోటు ఉండదని కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగులు ఈ ట్రైనింగ్ పూర్తి చేసి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం నూతన సర్వేయర్లకు శిక్షణ మెటీరియల్ ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధాని సమక్షంలో

**-పద్మశ్రీ అవార్డు అందుకుంటున్న బలహీన వర్గాల ఆశాజ్యోతి**
**-ఉద్యమ సూర్యుడు మహా జననేత మందకృష్ణ మాదిగ, -వరంగల్ సభలో జనం మందకు జేజేలు పలకాలి**
**-ఎం ఆర్ పి ఎస్,ఎం ఎస్ పి జిల్లా నాయకుడు వద్లమూడి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ముద్దుబిడ్డ మహా జననేత మందకృష్ణ మాదిగ పల్లెటూరులో జన్మించి అత్యున్నతమైన గౌరవాన్ని పొందిన శ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు ఎస్సీ వర్గీకరణ కొరకు సుదీర్ఘ పోరాటం చేసి గెలిచిన మహా నాయకుడు. ఇలాంటి నాయకుడికి భారతదేశంలోనే అరుదైన పద్మశ్రీ అవార్డు స్వీకరిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ కి ఉద్యమ నమస్కారాలు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా నాయకుడు వద్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కొరకు 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి గెలిచి వర్గీకరణ ఫలాలు 59 కులాలకు పంచిన నేత మందకృష్ణ మాదిగ అన్నారు.మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాలు పరిశీలించిన కేంద్ర ప్రభుత్వ పెద్దలు పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయటం ఆనందమన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,వికలాంగుల హక్కుల కొరకు పోరాటం చేసి గెలిపించిన నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. వరంగల్లో జరుగుతున్న అభినందన సభకు ప్రతి పల్లె నుండి మాదిగ,మాదిగ ఉప కులాలు వారు తరలిరావాలని కోరారు.

## వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం

**-చేసిన ఎమ్మెల్సీ, టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్.**



**వైరా-సూర్య మేజర్ న్యూస్**
వైరా మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ మదన్ లాల్ అకాల మరణం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. మదన్ లాల్ ఆత్మకు శాంతి చేకూరాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ జిల్లా అధ్యక్షులు పాత మధుసూదన్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి

**-మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని చెరువుమాధారం లోని రైతు వేదిక వద్ద చెరువుమాధారం, రాయగూడెం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంగళవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ పేదోడికి ఇందిరమ ఇళ్ల ను మంజూరు చేస్తుందని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు.ఏడాదిలోనే అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ యం.యర్రయ్య,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్,జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,మండల నాయకులు ఈవూరి శ్రీనివాసరెడ్డి, కే నాగేశ్వరరావు,తుమ్మ ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియోలు బంద్ విజయవంతం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఫోటో స్టూడియో లు బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలో మంగళవారం ఫోటో స్టూడియోలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ మాట్లాడుతూ...వృత్తిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.ఎన్నో ఏళ్ల గా స్టూడియో ధరలను సవరణ చేయాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా స్టూడియో సేవలు ధరలు మారకపోవటం వల్ల ఆర్ధికంగా నష్టపోతున్నామని అన్నారు.కస్టమర్లు, ప్రభుత్వ అధికారులకు తెలియజేసేందుకు బంద్ ను నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు,మండల కోశాధికారి వల్లాల ఉపేందర్,దండా సత్యనారాయణ,రామగిరి రవి,కొత్తకొండ వెంకట్,పేక్ మౌలానా జెరిపోతుల అంజిని తదితరులు పాల్గొన్నారు.

# కట్టువాగు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు,సూర్య(మేజర్‌న్యూస్)-** మండలంపరిధిలో విప్పల సింగారం గ్రామపంయితీలో రూ 83.40 లక్షల అంచనా ఖర్చుతో నిర్వహించిన కట్టువాగు పూడికతీత పనులకు భూమి పూజ చేసి పూడిక పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 2024 ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా మణుగూరు మండలంలో వరద ముంపుకి గురై 2000 కుటుంబాలు వరదల వలన ఇల్లు కొట్టకపోయి, గోడలుపడిపోయి, ఇంట్లో సామాన్లు కొట్టుకుపోయిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో మాట్లాడి ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి రూ 16,500 నష్టపరిహారం ఇప్పించామన్నారు. అదేవిధంగా వరదల కారణంగా సుందరయ్య నగర్‌లో ఒక వ్యక్తి మృతి చెందగా అదేవిధంగా అశ్వాపురంలో ఇద్దరు మృతి చందన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రతి కుటుంబానికి రూ 5 లక్షలు నష్టపరిహారం మృతిచెందిన 24 గంటల్లో అందజేశామని తెలియజేశారు.అదేవిధంగా వరద ముంపుకి గురై రైతు పొలాలు నష్టపోవడంతో ప్రతి ఎకరానికి రూ 10వేలు నష్టపరిహారం అందజేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని పేద ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈసారి వచ్చే వర్షాకాలం దృష్టి సాధించి ముందుగానే పూడికతీత పనులు ప్రారంభించామని ఇకపై వరదలు రాకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేసారు.ఈకార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు,ప్రభుత్వ అధికారులు,సింగరేణి అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి పూర్వవైభవం తధ్యం



**గుండాల,సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తధ్యమని తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి ఇల్లందుల అప్పారావు, టిడిపి పినపాక నియోజకవర్గ సమన్వయకర్త ఇల్లందుల నరసింహులు అన్నారు. మంగళవారం వారు స్వర్గీయ నందమూరితారక రామారావు జయంతి సందర్భంగా ప్రతీ ఎటా నిర్వహించే పార్టీ మహానాడుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన పార్టీ టిడిపి అని ఎన్నో సంస్కరణలు అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు తీసుకుపోవడం వల్ల సమాజంలో విప్లవాత్మక మార్పులను తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిందని నాడు కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించి నేడు కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిందని రేపు తెలంగాణలో ఏర్పడబోయే ప్రభుత్వంలోనూ తెలుగుదేశం పార్టీ కింగ్ మేకర్ పాత్రను పోషిస్తుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో టిడిపి చేసిన అభివృద్ధి ప్రతి పల్లెలో ఉందని ప్రతి పల్లెలో చెక్కు చెదరని ఓటు బ్యాంకూ ఉందని రాబోయే రోజుల్లో టిడిపికి పూర్వ వైభవం సంతరించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వాగబోయిన పుల్లయ్య, ఎస్టి సెల్ నాయకులు ముల్కం మల్లయ్య, ముల్కం రామకృష్ణ, వాగబోయిన ఉశార్, బీసీ సెల్ నాయకులు చీకటి యాకయ్య పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయంలో అధికారుల ఆకస్మిక తనిఖీలు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని ఈఈ సెల్ లో మంగళవారం సింగరేణి ఎస్టి ఉద్యోగస్తులు చీఫ్ లైజన్ ఆఫీసర్ వారి సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు.సింగరేణి సంస్థ లోని ఎస్‌టి అధికారుల (ఈఈ సెల్) పదోన్నతులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను మంగళవారం తనిఖీ చేశారు. ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురలీధర్ రావు మాట్లాడుతూ సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్ వారి సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్‌టి ఉద్యోగస్తుల చీఫ్ లైసన్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురలీధర్ రావు, ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, కార్పోరేట్ ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రామ్ బాబు, కమిటీ సభ్యులు కే.హాతిరామ్, డి.పంతులా, బి.రాంబాబు, పర్సనల్ మేనేజర్ వై.ప్రభాకర్ రావు, డివై.పిఎం లు బి.గట్టు స్వామి, కే.సంతోష్ , సీనియర్ పిఓ గౌస్ పాష, ఈఈ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన జిఎంలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగాజూన్ 2వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో 11 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుక నిర్వహణ ఏర్పాట్లను మంగళవారం జిఎం(వెల్ఫేర్, సిఎస్ఆర్) జి.వి.కిరణ్ కుమార్, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఎండి ఎన్.బలరామ్ ముఖ్య అతిధి గా పాల్గొనే ఈ ప్రధాన వేడుకల వేదిక, ఇతర ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిధులకు, సింగరేణీయులకు వారి కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 2వ తేదీన టెండర్ సీల్డ్ కం బహిరంగ వేలం

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-**పాల్వంచ మండలం, కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవ స్థానము (పెద్దమ్మగుడి)లో జూన్ 2వ తేదీన ఉదయం 11 గంటల నుండి దేవాలయమునకు చెందిన 2 ఏసి ఫంక్షన్ హాల్స్. ఈ టెండర్ సీల్డ్‌కం బహిరంగ వేలం నిర్వహించబడునని దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన పాలక మండలి ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఆసక్తి గలవారు డిపాజిట్ సొమ్ము రూ 5 లక్షలుడిడి. తీయాలన్నారు. ఫంక్షన్ హాల్ కాలపరిమితి 3 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఆసక్తి కల వారుకార్యనిర్వహణాధికారి కార్యాలయమును సంప్రదించాలన్నారు.



## ఈనెల 29న హుండీ లెక్కింపు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో అమ్మవారి హుండీ మార్చ్ 10 నుండి మే 28 వరకు భక్తులుమొక్కుడిగా సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు 29 తేదీన ఉదయం దేవాలయం ఆవరణలో లెక్కింపు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.

# జన్మదిన వేడుకలో పాల్గొన్న పైడి



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచలో సత్తుపల్లి మున్సిపల్ మాజీ చేర్మెన్ దొడ్డాకుల స్వాతి గోపాల్ మనవడు మొదటి పుట్టినరోజు వేడుకలో జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.వారితో పాటు ప్రభాకర్,రమేష్, జనార్దన్,తదితరులు ఉన్నారు.

## భారీ స్థాయిలో పట్టుబడిన గంజాయి?

**జూలూరు పాడు, సూర్య (మేజర్ న్యూస్) -** జూలూరుపాడు మండల పరిధి పోలీసులు వాహనాల తనిఖీల్లో ప్రభుత్వ నిషేధిత గంజాయి భారీ స్థాయిలో పట్టుబడినట్లు విశ్వసనీయ సమాచారం?...వేరే రాష్ట్రానికి చెందిన ముఠా కంటైనర్ లో భద్రాచలం రహదారి నుండి ఖమ్మం వైపు వెళుతుండగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడినట్లు తెలుస్తోంది..? పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గైర్హాజరవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహణ





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) :** కొత్తగూడెం ఏరియాలోని జెవిఆర్ సి.హెచ్.పి లో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం 2025 సంవత్సరంలో జనవరి నుండి మే నెల వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరవుతున్న ఉద్యోగులకు విధులకు ఎ ే జ ం ా వా ్య ల ని మంగళవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఈ కా ం ్య ్ర క ్ వ ా ని కి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ విధులకు గైర్హాజరు అవుతూ ఈ సంవత్సరం 2025 లో జనవరి నుండి మే నెల వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గైర్హాజరు కాకుండా విధులకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించడానికి ఈ కౌన్సిలింగ్ కు పిలవడం జరిగిందన్నారు. ఈ కౌన్సిలింగ్ కు హాజరైన ప్రతి ఉద్యోగి గైర్హాజరు అవుటకు గల కారణాలను జిఎం ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే మెడికల్ కారణంగా విధులకు హాజరుకాని ఉద్యోగులను సంబంధిత అధికారులతో వారి ఆరోగ్య స్థితిగతులను మెడికల్ డిపార్ట్మెంట్ వారితో రివ్యూ చేయించాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధిత అధికారులు, మెడికల్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, గైర్హాజరుకు కారణాలు అడిగి తెలుసుకొని, గైర్హాజరు వలన వారికి, వారి కుటుంబాలకు, సంస్థకు కలిగే నష్టాలను వివరించి రోజువారీగా విధులకు హాజరవ్వాలని తెలియజేశారు. అలాగే జెవిఆర్ సి.హెచ్.పి సంక్షేమ అధికారి దారా కావ్య కు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు ప్రతి వారం వారి హాజరులను తీసి, వారిని విధులకు హాజరయ్యేలా మోనిటరింగ్ చేస్తూ కౌన్సిలింగ్ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నెల రోజుల తర్వాత వారి హాజరు వివరాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్. నరసింహారావు, జెవిఆర్ సి.హెచ్.పి డిజిఎం కే. సోమశేఖర్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ ప్రసాద్, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి - ఎండి.రాసుద్దీన్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, ఐఎఫ్ టుయు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాని అన్నారు. ఐఎఫ్టియు అనుబంధం తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ , తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీల విలీన సమావేశం మంగళవారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో మోటర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి.మోహన్ రావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండి.రాసుద్దిన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి మాట్లాడుతూ జిల్లాలో ఐఎఫ్ టియు అనుబంధంగా కొనసాగుతున్న రెండు మోటార్ యూనియన్లు ఒకటిగా ఉండి ఈ జిల్లాలోని మోటార్ కార్మికుల సమస్యలు,వేతన ఒప్పందాల పై భవిష్యత్తు లో ఉద్యమ కార్యక్రమాలు రూపొందించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినప్పటికీ మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు నేటికీ పాలకులు ఏర్పాటు చేయలేదని విమర్శించారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12వేలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ విలీన సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.

### జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఆటోమోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా అధ్యక్షులుగా మోత్కూరి మల్లికార్జున రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ గా నరాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా యనగంటి రమేష్, ప్రధానకార్యదర్శిగా డి.మోహన్ రావు, సహాయకార్యదర్శిగా మిడిదొడ్డి నాగేశ్వరరావు, కోశాధికారిగా ఎల్.మారుతీరావుతో పాటు మరో 15మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోటార్ ఫెడరేషన్ జిల్లా నాయకులు శరత్,రాజు లోద్,రేసు అంజయ్య, గంగారపు కోటయ్య, పాలెపు రవి,ఎన్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

### మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సయ్యద్ సాదిక్ అలి..




**ఖమ్మం, మే27 సూర్య టౌన్ న్యూస్:** వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ లో గల మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, బడుగు బలహీన వర్గాలకు ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు.

# ఆర్ పి వి సంస్థ 2వ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా, షేక్ ఖాసిం, అబ్దుల్ వాహేద్, గౌరవ అధ్యక్షులుగా మస్జిద్ ఏ (సదర్) మహమ్మద్ ఫయాజ్..





### నూతన కమిటీకి పలువురి శుభాకాంక్షలు..

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ మే 27 :** ముస్లిం మైనార్టీల వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం, ముస్లిం హక్కుల సాధన కోసం నిర్మితమైన రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో ఖమ్మం నగరంలోని 2 వ డివిజన్ లో నూతన కమిటీ నియామకం జరిగింది. మంగళవారం ఖమ్మం నగరంలోని 2 వ డివిజన్ పాండురంగా పురంలో గల మస్జిద్ ఎ ఖుబా ఆవరణలో ఆర్ పీ వీ సంస్థ నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ ఖాసిం, అబ్దుల్ వాహేద్, గౌరవ అధ్యక్షులుగా సదర్ మహమ్మద్ ఫయాజ్, గౌరవ సలహాదారులు మౌలానా మహమ్మద్ గులాం రబ్బానీ..(ఆలిమ్), ఉపాధ్యక్షులు గౌస్ పాషా, యాకుబ్ మియా, సహాయ కార్యదర్శులుగా ఏండి. అబ్దుల్ వహీద్, షేక్ హుస్సేన్ మియా, ఈసీ సభ్యులుగా షేక్ సుభాని, ఎండి సలీం, షేక్ ఇర్ఫాన్, షేక్ జానీపాషా, నాగుల్ మీరా, తడుతరుల నునియమించారు.. అనంతరం నూతన కమిటీ బాధ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్.పి.వి. రఘునాథపాలెం మండలం, ఖమ్మం అర్బన్ అధ్యక్షుడిగా షేక్ అఫ్జల్ మియా నియామకం



**ఖమ్మం మే 27.::** రాజ్యాంగ పరిరక్షణ వేదిక రఘునాథపాలెం మండలం, ఖమ్మం అర్బన్ అధ్యక్షుడిగా మాజీ సదర్ షేక్. అఫ్జల్ మియాను నియమించినట్లు ఆర్ పి వి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి పేర్కొన్నారు.. ఈ సందర్భంగా అఫ్జల్ మియా మాట్లాడుతూ.. ముస్లిం హక్కుల సాధన కోసం వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం, శాంతి మార్గంలో పోరాడుతున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని తనకు ఈపదవిని అందించిన జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కు కృతజ్ఞతలు తెలిపారు..

# మృతదేహాలకు భయపడుతున్న పాలకులు

### సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలి

### ఘటనకు సంబంధించి బాధ్యులకే కేసులు నమోదు చేయాలి

### మీడియా సమావేశంలో వామపక్ష, హక్కుల సంఘాల నేతలు




**ఖమ్మం సూర్య అర్బన్ న్యూస్ :** మావోయిస్టు మృతదేహాలను చూసి పాలకులు భయపడుతున్నారని అందుకే నంబాల కేశవరావు –సహా ఎనిమిది మంది మృతదేహాలను అప్పగించలేదని వామపక్ష, ప్రజా హక్కుల సంఘాల నేతలు ఆరోపించారు. శత్రు దేశాల సైనికులు యుద్ధంలో మరణిస్తే మృతదేహాలను స్వదేశానికి అప్పగిస్తారని కానీ మావోయిస్టు మృతదేహాలను అప్పగించకుండా ప్రభుత్వం కిరాతకంగా వ్యవహరించిందని తెలిపారు. మంగళవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వామపక్ష ప్రజా హక్కుల సంఘాల నేతలు మాట్లాడుతూ ఛత్తీస్ ఘఢ్ ప్రభుత్వం న్యాయస్థానానికి ఇచ్చిన హామీని సైతం నిలబెట్టుకోలేదని వారు ఆరోపించారు. సజీవంగా పట్టుకుని అతి దగ్గర నుంచి కాల్చి చంపారని అందుకే మృతదేహాలను అప్పగించలేదని వారు తెలిపారు. దశాబ్దాల పాటు ప్రజల పక్షాన పోరాడిన వారి మృతదేహాల ముందు తప్పతాగి నాట్యం చేస్తున్నారని ఇదెక్కడి మానవత్వం అని ప్రశ్నించారు. కేంద్ర హెూంమంత్రి, ఛత్తీస్ ఘఢ్ హెూంమంత్రి నారాయణపూర్ ఎసిపిపై కేసులు నమోదు చేసి విచారణ జరిపి రాజ్యాంగ బద్ధంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ని పాలకులే ఉల్లంఘిస్తున్నారని వారు తెలిపారు. ఒక సైనిక అధికారి ఫోన్ చేస్తే రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగిందని స్వదేశంలో ప్రజల కోసం పోరాడుతున్న వారు శాంతి చర్చలకు సిద్ధమంటే ఎందుకు స్పందించరని వారు ప్రశ్నించారు. ఆదివాసీల మనుగడ పైన సుప్రీం కోర్టు స్పందించాలని, ఆపరేషన్ కగార్ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో శాంతి సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, సిపిఐ జాతీయ సమితి –సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఎన్డి నాయకులు లక్ష్మి నారాయణ, సిసిఏ బాధ్యులు కాకి భాస్కర్, ఐవి రమణారావు, రవిమారుత్, విజయ్, చిర్రా రవి, వివిధ పక్షాల నేతలు ఎస్కె జానిమియా, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, మాదినేని రమేష్, వై. విక్రం, ఝాన్సీ, ఎస్ కె ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో వచ్చే నెల (జూన్)3వతేదీన భారతరత్న



**సూర్య టౌన్ న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహా విష్కరణ కార్యక్రమం జరుగుతుంది.గాయత్రి గ్రానైట్స్ కంపెనీ సహకారంతో ఇనుగుర్తి పెద్ద బస్టాండ్ (అంబేద్కర్ చౌరస్తాలో)వద్ద ఈ విగ్రహాన్ని నెలకొల్పుతున్నారు.ఈ సందర్భంగా ఇనుగుర్తి అంబేద్కర్ సంఘం నాయకులు గుజ్జునూరి బాబురావు,పింగిలి శ్రీనివాస్,బేతమల చంద్రయ్య,పప్పుల వెంకన్న 108,నాగలి సుధాకర్ బాబు తదితరులు మంగళవారం సాయంత్రం ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిశారు.ఇనుగుర్తిలో ఏర్పాటు చేస్తున్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి ఆహ్వానపత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందిస్తూ,తన స్వగ్రామం ఇనుగుర్తిలో జరుగుతున్న ఈ మంచి కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని వారికి హామీనిచ్చారు.